

అర్చన

వేదుల మీనాక్షీదేవి

వరలక్ష్మి గృహలక్ష్మిగా మారి పదిహేను సంవత్సరాలైంది భర్త శ్రీకాంత్ మెడికల్ రిప్రజెంటేటివ్. ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు

పిల్లలు ఒక్కరోజుకూడా మానకుండా స్కూలుకి వెడుతున్నారు. ఆడపిల్లలు పెద్దవాళ్ళు, మగపిల్లలు చిన్నవాళ్ళు. ఆఖరి పిల్లవాడికి ఎనిమిదేళ్ళు.

ఉదయం పిల్లలను తయారుచేసి భోజనం పెట్టి పంపేసరికి తొమ్మిదిన్నరగంటలయేది. అప్పుడు కాస్త వూపిరి పీల్చుకుందుకు అయేది ... భర్త వూళ్ళో వుంటే ఏదో పనితో రోజల్లా సరిపోతుంది. ఒక్క నిముషం తీరిక వుండదు.

భర్త శ్రీకాంత్ తరుచు క్యాంపులకు వెడుతూంటాడు. ఇంటి యజమాని వూళ్ళో లేకపోయినా వంట, భోజనాలు, ఫలహారాలు వంటివి సక్రమంగా అన్నీ జరిగిపోతూనేవుంటాయి. కాని,

వరలక్ష్మి చిన్నప్పటినుండి స్వార్థపరురాలు ఎంతసేపూ ఎదటివారు తనకేం చేశారు ? అనే ధోరణే ! ఈతగింజ వేసి తాటిగింజ లాగే ఆత్యాశాపరురాలు ... తన గురించి చెడ్డగా యెవరైనా అనుకుంటున్నారేమోనన్న ఆలోచన ఆమె కనవసరం. ఎవరేమనుకున్నా ఆమెకు లెక్కలేదు. ఎదటివారిని చిన్నచూపు చూసే లక్షణం చాలా వుంది.

చిన్నప్పుడు గొప్పవారి పిల్లలతో స్నేహం చేసేది. వాళ్ల యిళ్ళకు వెళ్లేది ... తన యింటికి రమ్మని వాళ్ళని ఆహ్వానించేది. అవతలవారివల్ల లాభం వుంటేనేగాని స్నేహం చెయ్యాలనిపించేది కాదు.

క్రమంగా వయసు ముదిరినకొద్దీ ఈ లక్షణాలు యెక్కువకావడంతో ఒకవిధమైన గర్వరేఖ పొడసూపింది భర్త ఇంట్లో ప్రవేశించాక. ఇరుగుపొరుగువారితో కబుర్లు చెప్పేది. మాట్లాడేటప్పుడు కళ్ళూ, చేతులూ తిప్పుతూ చమత్కారంగా మాట్లాడుతున్నాననే భావం ఆమెలో గోచరించేది. ఏ వయసువారితో ఆ వయసు దానిలాగ ప్రవర్తించేది ఎదుటివారిని ఆకాశానికి యెత్తేసినట్లు మాట్లాడ్డం, వారు వెనుతిరగ్గానే అంత చెడ్డవాళ్ళు లేరని, వున్నవీ లేనివీ యెన్నో కల్పించి నేరం చెప్పేది. ఆమెకు అది వెన్నతో పెట్టిన విద్య. ఏ ఇద్దరు సుఖంగావున్నా వారి మధ్య వైషమ్యాలు లేవదీస్తేగాని ఆమె కళ్ళు చల్లబడేవికావు. మనసు కుదుటబడేదికాదు !

చిన్నపిల్లల మనోవికాసానికీ, విజ్ఞానాభివృద్ధికీ దోహదం చేసి, విద్యపట్ల వారి కాసక్తి కలిగించేందుకు అంతటా ఆదర్శ శిశు విద్యాలయాలు వెలిశాయి. కాస్త ఖర్చుపెట్టగలిగినవారు తమ పిల్లలను చేర్పిస్తున్నారు. వరలక్ష్మి తన పిల్లల్ని అందులో చేర్పించింది. అందుకు రెండు కారణాలు.

ఇంట్లో నిత్యం జరిగే వాలి సుగ్రీవ యుద్ధం వుండదు — అధమం ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నది మొదటిది.

ఇక రెండవది : సంఘంలో, తన యిరుగు పొరుగువారిలో తన ఆధిక్యత కనబడాలి ... తన భర్త సంపాదన చెప్పుకోతగినంతగానే వుంది. ఏమీ పనిలేనట్లుగానూ, ఏమీ చెయ్యనట్లే అనిపిస్తుంది. ఆ వ్యక్తి వూళ్ళో వుంటే ఎంతో పని వున్నట్లు, ఆనాడే సుష్టుగా వంటా వగైరా చేసినట్లు ఫీలవడం జరుగుతుంది. అతను వూళ్ళో లేనప్పుడు మరీ కాలం గడిచేదికాదు వరలక్ష్మికి. ఏవో పత్రికలు, పుస్తకాలు అద్దెకు తీసుకుని చదివేది. కొత్తలో అత్తమామలు సహాయంగా వుండేవారు శ్రీకాంత్ క్యాంపులో వున్నప్పుడు. క్రమంగా వారికి వచ్చివుండడం వీలుపడ్డంలేదు.

పిల్లలు క్రమంగా పెద్ద క్లాసుల్లోకి వస్తున్నారు. పెద్దపిల్లకి 14 వ ఏడు రెండవ పిల్లకి 12 ఏళ్ళు. మగపిల్లలు 10, 8 ఏళ్ళ వాళ్ళు.

ఆ చుట్టుప్రక్కల పిల్లలతో కలిసి స్కూళ్లకు వెడుతూ వస్తూ వుండేవారు. ఒక్కొక్కప్పుడు హోం వర్కు చేసుకుందుకు సాయంత్రం క్లాసు పిల్లలు వీళ్ల యింటికి వచ్చేవారు. కలిసి చదువుకునేవారు.

ఏవైనా సందేహాలు వస్తే వరలక్ష్మి చెబుతూండడం, వచ్చిన పిల్లల్ని ఆశ్చర్యపరచేది.

వరలక్ష్మి ఇంటర్ చదువుతూండేది పెళ్లి

...మయానికి. ఆ తరువాత మానేసింది. ''మా అమ్మగారు చదువుకున్నారు'' అని పెద్దపిల్ల గిరిజ వాళ్లలో చెప్పి వాళ్లని మరింత చకితుల్ని చేసేది.

వరలక్ష్మి యిరుగుపొరుగు యిళ్లకు వెళ్లేది. కబుర్లు చెప్పేది. తమ విషయాలు మహాగుట్టు... అవతలవాళ్ల విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం యెక్కువ. వార్తలు మొదలు వంట, వార్పు వరకు ఆమె చర్చించని విషయం వుండదు.

కొత్తలో బాగానేవుందనిపించినా, క్రమంగా పాడైపోయిన గ్రాంఫోన్ రికార్డులాగా ఒకే పద్ధతిలో, అదే డాంబిక పదజాలంతో, పకపక నవ్వుతూ మధ్య మధ్య ఆనందంపట్టలేక చప్పట్లు కొడుతూ మాట్లాడ్డంపట్ల విముఖత కలిగింది ఆమెపట్ల ఇరుగుపొరుగువారికి. 'ఓహో' అంటే 'ఓహో' అనడంతప్ప జోక్యం కలిగించుకునేవారు కారు. తటస్థవిధానం అవలంబించారు.

* * *

''ఇవ్వాళ మా తమ్ముడి రెండవ పుట్టినరోజు. మీరు తప్పకుండా పేరంటానికి రావాలి. పిల్లల్ని కూడా తీసుకురండి. మా ఇల్లు మీ అమ్మాయి గిరిజకి తెలుసును'' అని వరలక్ష్మికి బొట్టుపెట్టి పేరంటం పిలుపు పిలిచింది మాణిక్యం.

మాణిక్యం గిరిజ క్లాసు పిల్ల, వైశ్య బాలిక. 'తప్పకుండా వస్తానమ్మా' అంది వరలక్ష్మి.

పేరంటానికి వెళ్ళిన వరలక్ష్మిని ఎంతో మర్యాద చేశారు మాణిక్యం యింట్లో వాళ్ళు ఆమె చదువుకున్నదనీ, చీమంత గర్వం కూడా లేదనీ వచ్చిన పేరంటాళ్లతో చెప్పింది మాణిక్యం తల్లి భ్రమరాంబ. వాళ్లింటో వాళ్లనందరినీ వరలక్ష్మికి పరిచయం చేసింది.

లోనికి తీసుకువెళ్లి ఫలహారం,కాఫీ యిచ్చారు. ఇంటికి వెళ్లడానికి లేచింది వరలక్ష్మి.

''రేపు మధ్యాహ్నం మీ యింటికి వస్తాను. తీరుబడేనా మీకు ?'' అడిగింది భ్రమరాంబ.

''తీరికగానే వుంటుంది. తప్పకుండా రండి. ఒకళ్ల యిళ్లకు ఒకళ్లం వస్తూ పోతూ వుంటేనే కదా పరిచయాలు, స్నేహాలు అయేది ? స్నేహం అంటే నేను ప్రాణం యిస్తాను సుమండీ'' అంది వరలక్ష్మి.

మర్నాటి మధ్యాహ్నం వచ్చిన భ్రమరాంబను ఎంతో ఆప్యాయంగా లోనికాహ్వానించింది వరలక్ష్మి. కాఫీ, టిఫిను యిచ్చింది ...

''మిమ్మల్ని ఒక్కమాట అడగాలని వచ్చాను'' అంది భ్రమరాంబ.

''అంత సందేహం యెందుకు ? నా దగ్గర మీకేం మొగమాటం అక్కర్లేదు. అడగదలచుకున్నది నిక్షేపంలాగ అడగండి'' అంది వరలక్ష్మి.

''మా పెద్దమ్మాయి ఎనిమిదవ తరగతి ప్యాసైంది. ఇక స్కూలుకి పంపవద్దని మానిపించేశారు వాళ్ల నాన్నగారు ... పెళ్లైనా చెయ్యాలి. చదువైనా చెప్పించాలి. ఈ రోజుల్లో పిల్ల ఏం చదువుకుంది ?'' అని అడుగుతున్నారు పెళ్లిచూపులలో ఈపరిస్థితులలో మీచేత ప్రైవేటు చెప్పిద్దామని వుంది అమ్మాయికి. ప్రైవేటుగా

ఆర్జన

మెట్రిక్‌కి కడతానంటోంది. మీరు మా సుధకి ప్రైవేటు చెప్పాలి. మధ్యాహ్నం మా యింట్లో మగవాళ్లు షాపుకి వెళ్లిపోతారు. స్వంత రిక్షా వుంది పంపిస్తాను, మీకు శ్రమ లేకుండా'' అంది భ్రమరాంబ.

వరలక్ష్మికిది అనుకోని విషయం. అభ్యర్థన... ఇది గర్వకారణమైన విషయం. అయినా అంతలో తను తేలిపోకూడదు అనుకుంది.

''నేనెప్పుడూ ప్రైవేట్లు చెప్పలేదు. మా పిల్లలకే ఎప్పుడైనా పాఠాలు చెబుతూంటాను. కాదూ కూడదూ అంటే మీ అమ్మాయిని మా యింటికి పంపండి—'' అంది.

''అలాగ పంపే మాటైతే స్కూలుకే పంపేవారు కదుటండీ వాళ్ల నాన్నగారు'' అంది భ్రమరాంబ.

అనుభూతి

డా॥ సి. నారాయణరెడ్డి

చూస్తున్నాను నేను విభ్రాంతంగా
చుక్కలకు అర్ధరాత్రి
చెమట పోస్తూ వుంటే.

వింటూ వున్నాను నేను
వెర్రెత్తిన వెన్నెముకలో అరిచే
వేదనను ఆత్మీకరించుకుంటూ.

తడుతూ వున్నాను నేను
తలుపుల్లేని చీకటిని తెరిచే
వెలుగు బీగాల కోసం.

నిద్రిస్తున్నాను నేను నీరవంగా
సముద్రం చెరువుల్ని తట్టుకుని
శ్రవణేంద్రియం మేల్కొని వుండగా.

అనుభవిస్తున్నాను నేను
అమృతాన్ని తిరగమోత వేసి
ఆశల దొన్నెల్లో వడ్డిస్తూ వుంటే.

''అయితే మీ అమ్మాయిని సినిమాకి కూడా వెళ్లనియ్యడం లేదేమిటి ? గుమ్మం కదలకుండా బంధించేస్తున్నారా ?'' గలగలా నవ్వింది వరలక్ష్మి.

''సినిమాలకు మేమంతా కలిసే వెడతాంకదా? ప్రైవేటుకని రోజూ ఒక్కపిల్లనీ పంపడానికి ఒప్పుకోరు. మీరే వచ్చి చెప్పాలని నా కోరిక'' అని ప్రాధేయపడింది భ్రమరాంబ.

''మా వారికి క్యాంపు లేనప్పుడు రావడం ఎలాగ కుదురుతుందండి ?'' అంది వరలక్ష్మి.

''అంతగా ఆయన వచ్చినప్పుడు అప్పుడప్పుడు రావడం మానినా ఫరవాలేదు. నెలకు యాభై రూపాయలిస్తాం'' అంది భ్రమరాంబ.

''ఇవ్వాళ మా వారు వస్తారు. ఆయనతో చెబుతాను మీరు చెప్పిన విషయం మీ అమ్మాయి మాణిక్యంచేత కబురంపుతానులెండి'' అని ఆమెను పంపింది వరలక్ష్మి.

భ్రమరాంబ వెళ్లాక ఆలోచనలో పడింది వరలక్ష్మి. ఆమెలోని స్వార్థం బుసలు కొట్టింది. భ్రమరాంబ గొప్పది. వాళ్లకి పెద్ద పెద్ద షాపులున్నాయి. అటువంటి వాళ్లతో సాన్నిహిత్యం మంచిది ... అనుకుంది ఇంత గింజవేసి తాటిగింజ లాగే స్వభావంగల వరలక్ష్మి.

తన భర్త యింకా నాలుగురోజుల వరకు రాడు. అయినా తను ఆలోచించుకుందుకు సాకుగా చెప్పింది

మర్నాడు తన అంగీకారాన్ని మాణిక్యంతో చెప్పి పంపింది. ఆ మరుసటి రోజు మంచిదనీ రెండుగంటల వేళ రిక్షా పంపమనీ కబురంపింది

ఆమె అన్న ప్రకారం మరుసటి రోజున భ్రమరాంబ పంపిన రిక్షాలో వెళ్లింది వరలక్ష్మి.

భ్రమరాంబగారింట్లో పాఠం చెబుతున్నట్లు తెలిసి, వాళ్ల బంధువులు, ఆ యిరుగు పొరుగ వారు (అంతా ధనవంతులే) పెళ్లి కాకుండా యింట్లోవున్న తమ ఆడపిల్లలకు ప్రైవేట్లు చెప్పమన్నారు. అంతా యాభైరూపాయల చొప్పున యిస్తామన్నారు.

అంగీకరించింది వరలక్ష్మి...ఆరుపాఠాలు !... మూడువందల రూపాయలు నెలకు ...

భర్త వచ్చాక విషయం విని చాలా బాధ పడ్డాడు.

''నేను సంపాదిస్తున్నది తక్కువేం కాదు. కదా ? ... ఇంటి పట్టున సుఖంగా వుండి ఏ పుస్తకాలో చూసుకుంటూ విజ్ఞానాభివృద్ధి చేసుకుంటే నయం కదా ! ఎందుకు వచ్చిన శ్రమ ?'' అన్నాడు.

''అయ్యో ! పిల్లలుగలవాళ్లం. ఎలాగో అలాగ నాలుగు రాళ్లు సంపాదించుకుని నిలవ చేసుకోకపోతే ముందు ముందు చదువులు, పెళ్లిళ్లు అంటే ఎలాగ వస్తుంది డబ్బు ? వాళ్ల అభివృద్ధి మన దృష్టిలో పెట్టుకోవద్దా ?'' అంది.

ఏమీ అనలేక వూరుకున్నాడు శ్రీకాంత్.

రెండు నెలలు గడిచాయి.

పాఠాలన్నీ అయి వచ్చేసరికి పొద్దుపోయేది. ఆదరా బాదరా వచ్చి వండిపెట్టేది.

తల్లి వచ్చేవేళకు కాఫీ కాచి అట్టేపెట్టేవారు పిల్లలు. ఒక్కొక్కప్పుడు పెద్దపిల్లను బియ్యం కడిగి స్టౌ మీద పడెయ్యమనేది తల్లి.

''ఎక్కడికి వెడితే అక్కడ వేడి వేడి ఫలహారాలు, కాఫీలు యిస్తారు ... వద్దు మొర్రో మంటే వినరు'' అంటూ కళ్లు చక్రాల్లాగ తిప్పుతూ అడక్కపోయినా కనబడ్డవాళ్లందరితోటీ గొప్పలు చెప్పుకుంటుంది వరలక్ష్మి.

పాఠాలు ప్రారంభించి ఆరు మాసాలైంది ... పిల్లలపట్ల వెనకటి శ్రద్ధ లేదు. సుష్టైన భోజనం లేదు ... ఓ ఫలహారం లేదు వేళకింత వుడకేసి పడేసి వెళ్ళిపోయేది ప్రైవేట్లకి. ఆలనా పాలనా లేక చిక్కి సగమయ్యారు పిల్లలు.

''చూశారా ఈ నెక్లెసు ? కంగన్‌హాల్లో కొన్నాను. గోల్డుకవరింగుది'' అంటూ చూపించింది భర్తకు.

''చిన్నప్పటినుండి రోల్డుగోల్డు వస్తువులన్నా, సినిమాలన్నా మహాపిచ్చి'' అని వరలక్ష్మి తల్లి అనడం గుర్తుకువచ్చి నవ్వుకున్నాడు శ్రీకాంత్.

ఏడాది గడిచింది.

కట్టిన చీర కట్టకుండా, పెట్టిన నగ పెట్టకుండా (రోల్డుగోల్డువే) రోజూ ఒక కొత్త రకం అలంకరించుకుంటోంది. "ఎండాకొండా అనకుండా కష్టపడి సంపాదిస్తున్న సొమ్ము ఈ మాయనగలపాలు చేస్తున్నా"వని మందలించేవాడు.

"ఇదో పిచ్చి అనుకోండి" అని తేలికగా అతని మాటలు కొట్టేసి నవ్వేది.

* * *

"ఏమండీ, మేష్టరమ్మగారున్నారా?" అంటూ ప్రైవేట్ల వాళ్ల పనివాళ్లు వచ్చి అడిగారు అయిదారుగురు.

ఆనాడు ఆదివారం. పిల్లలు యింట్లోనే వున్నారు.

"ప్రైవేట్లు చెప్పడానికే వెళ్లారు" అన్నారు పిల్లలు.

"పదిరోజాల నుండి రావడంలేదు. ఊరికి వెడతానని చెప్పారట. వచ్చారేమో కనుక్కుందామని వచ్చాం" అన్నారు వచ్చినవాళ్ళు.

"ఎక్కడికి వెళ్లావమ్మామరి" అని అడిగారు తల్లి వచ్చాక.

"వాళ్ళ పిల్లలకి శ్రద్ధలేదు. తెలివితేటలంతకన్నా లేవు. అలాంటివాళ్లకి చెప్పినా మాట దక్కదనీ, పరీక్షలో ఫెయిలయితే నన్ను తిట్టుకుంటారనీ ఆ పాఠాలు మానేశాను వూరికి వెడుతున్నాననే వంకతో ... కొత్తగా ఇంజనీరుగారింట్లోను, ఓ లాయరుగారింట్లోను, ఓ జమీందారుగారింట్లోనూ చెబుతున్నాను. వాళ్లు చాలా తెలివైనవాళ్ళు. ఒక్కమారు చెబితే అందుకుపోతారు వాళ్లు ... ఈమారు ఎవరైనా వస్తే నేనెక్కడికి వెళ్లానో మీకు తెలియదని చెప్పండి" అని గట్టి కట్టడిచేసింది వరలక్ష్మి పిల్లల్ని.

పది పదిహేనురోజులు ప్రైవేట్లు వాళ్ళు వచ్చి తిరిగిపోతున్నారు.

ఎప్పుడూ తలుపు తాళం వేసి వుంటోంది. పిల్లలు స్కూళ్లకు వెళ్లిపోతారు. ఉన్నా, పెరటివైపు మసులుతారు. వీధివైపు తాళం వుంటుంది. అది వరలక్ష్మి బుద్ధి వైశద్యం.

ఇప్పుడు వరలక్ష్మి ఎవ్వరితోనూ మాట్లాడ్డం లేదు మునుపటిలాగ. తన హోదా పెరిగినట్లు ఆమె భావన ... ఆమె ప్రతికదలికలోనూ, మాటలోనూ వ్యక్తం అవుతోంది ఆ భావన.

* * *

"ఈ తెల్ల పొడి వుంగరం చూశారా ఎంత బాగుందో" అంటూ తన వ్రేలి నున్న వుంగరం తీసి శ్రీకాంత్ చిటికెన వ్రేలుకి పెట్టింది.

పరిగ్గా సరిపోయింది అతని వ్రేలికి.

"ఎంత ?" అన్నాడు శ్రీకాంత్.

"పదిరూపాయలు" అంది వరలక్ష్మి.

"ఆఁ హాఁ" అన్నాడు నిర్లిప్తతగా.

మాయ వస్తువులకు వెదజల్లుతోంది సొమ్మంతా అనుకున్నాడు తనలో ... పైకి అన్నా ప్రయోజనం శూన్యం. పైగా, ఇటీవల ఆమె వెనకటి వలె సరదాగా తీసుకోడంలేదు. ముఖాన ప్రసన్నత లేదు.

"మిమ్మల్నేం తెమ్మనడంలేదు. మీ సొమ్మేం ఖర్చవడంలేదు. నా స్వార్జితంతో కొనుక్కున్నానివన్నీ, ఎందుకంత కోపం ? ... అమ్మ పెట్టా పెట్టదు ... అడుక్కు తినానివ్వదు అన్నట్లుంది మీ వరస" అని దులిపేస్తోంది. మనస్సులోని అక్కసంతా వెళ్లగక్కుతోంది. కోపంతో తారాజువ్వలాగ యెగిరి పడుతోంది నోరెత్తితే ... తను సమాధానం చెప్పలేక కాదు వూరుకుంటున్నది. వరలక్ష్మి ఎంత మాటైనా అనడానికి జంకే మనిషికాదు ... మాటామాటా పెరిగితే నలుగురిలో

కొన్ని

మార్చి

భారతి

ఆకర్షణలు

* వేదనా వాసుదేవమ్

* టెర్రరిస్టుతో ఇంటర్వ్యూ

* దిక్కులేనోడు

యద్దనపూడి సులోచనారాణి
దాంపత్యవనం (సీరియల్ ప్రారంభం)
కోడూరి (ఆరెకపూడి) కౌసల్యాదేవి
హైందవి (సీరియల్)
మాదిరెడ్డి సులోచన
కలహంస (సీరియల్)
మీరు నెలనెలా చదువుతారు
సచిత్ర మాస పత్రిక

నవ్వులపాలవడం తప్ప ప్రయోజనం శూన్యం. అందుకే శ్రీకాంత్ జవాబు చెప్పడం మాను కున్నాడు.

'మా అమ్మకి సుస్తీగా వుందని వుత్తరం వచ్చింది. మీరు పదిరోజులవరకు క్యాంపుకి వెళ్లరు గనక పిల్లల్ని చూస్తూండండి. కాస్త తగ్గగానే వచ్చేస్తాను'' అంది వరలక్ష్మి భర్తతో.

తండ్రి వ్రాసిన వుత్తరం చూపించింది.

కన్నీళ్లు పెట్టుకుంది.

హైదరాబాదు బస్సు యెక్కించి వచ్చాడు శ్రీకాంత్.

వరలక్ష్మి వెళ్లి నాలుగు రోజులైంది.

పిల్లల్ని తను చూడలేక తల్లితో పంపివేశాడు శ్రీకాంత్.

* * *

''ఈ ఉంగరం కొత్తగా కొన్నావా? ఇదివరకు నీ చేతిని ఉంగరం చూడలేదే...'' అన్నాడు శ్రీకాంత్ మిత్రుడు నరసింహారావు. ఓ సాయంత్రంవేళ వాహ్యాళిగా వెడుతున్నారు మిత్రులిద్దరూ.

''ఇదీ ఓ ఉంగరమేనా? మా ఆవిడ పిచ్చి వ్యామోహం ... ఇది రోల్డుగోల్డుది. కంగన్‌హాల్లో వున్న వస్తువులన్నీ మా ఆవిడ కొన్నదన్నా అతిశయోక్తికాదు'' అన్నాడు శ్రీకాంత్ ఉంగరం తీసి మిత్రుని చేతికి యిస్తూ.

నరసింహారావు విశ్వబ్రాహ్మణుడు.

ఆ ఉంగరాన్ని పరిశీలనగా చూశాడు.

''నిన్ను మీ ఆవిడ టోకరా వేయించిందోయ్. బంగారంది అంటే అంత ఖర్చుపెట్టి యెందుకు కొన్నావని నువ్వు అనకుండా అబద్ధం చెప్పివుంటుంది. ఈ రాయి పుష్యరాగం. చాలా ఖరీదైంది'' అన్నాడు మిత్రుడు.

అతని మాటలు వేళాకోళంగా తీసిపారేశాడు శ్రీకాంత్. అయినా, ఇంటికి వచ్చాక అతని మాటలు శ్రీకాంత్ మనస్సులో పనిచేయడం ప్రారంభించాయి.

తనకు తెలిసిన ఒక షావుకారు దగ్గరకు వెళ్లి ఉంగరం చూపించి ''ఈ బంగారం మంచిదేనా? మోసంలేదుగదా?'' అని అడిగాడు.

గీటురాయి మీద గీటు పెట్టాడు షావుకారు. రాయిని చాలాసేపు పరిశీలించాడు.

''దీనికేమండి. మేలిమిబంగారం — ఇలాంటి బంగారం ఇప్పుడెక్కడ వుందండి? రాయి పుష్యరాగంది ... మూడువందల పైమాటేగాని తక్కువకాదు. ఎవరికైనాసరే చూపించండి. ఈమాటే చెబుతారు.'' అన్నాడు షావుకారు.

దిమ్మెరపోయాడు శ్రీకాంత్.

శ్రీకాంత్‌లో చెలరేగిన ఆలోచనలు అతని మనస్సును చిందరవందర చేస్తున్నాయి. వరలక్ష్మి అర్థంకాని సమస్యగా తయారైంది. ఉన్నవిషయం తనతో చెప్పవచ్చునుకదా? అయితే ... ఇటీవల ఆమె ధరిస్తున్న నెక్లెసులు, గొలుసు, గాజులు, రకరకాల చెవి ఆభరణాలూ రోల్డుగోల్డువి కావా? అన్నీ బంగారంవేనా?

ఈవిధమైన ఆలోచనలతో యిల్లు చేరుకున్నాడు. నగలకోసం భార్య బట్టల బీరువా తెరిచాడు. బట్టల మధ్య ఒక అట్టపెట్టె వుంది. అందులో నగలన్నీ వున్నాయి. తల్లి సుస్తీ అని వెళ్లడంవల్ల కంగారుగా అన్నీ వదిలేసి వెళ్లివుండాలి ... బంగారంవి కాకపోతే యింత భద్రపరచవలసిన పనిలేదు అనుకుంటూ వాటన్నిటినీ ఒక బ్యాగ్‌లో వేసుకుని తను ఉంగరం చూపించిన షావుకారు దగ్గరకే వెళ్లాడు శ్రీకాంత్.

''వీటి నాణెంకూడా చూడు'' అన్నాడు.

''మంచివేనండి ... సరికొత్తగా వున్నాయి. చేయించినవా? కొన్నవా?'' అడిగాడు షావుకారు.

''కొన్నవే ... ఏం అలా అడుగుతున్నావు?''

''చేయించినవే అయితే మీకు సందేహం వుండదుకదా? కొన్నవేమో అనిపించి అడిగానండి'' అన్నాడు షావుకారు.

''ఎంతైనా షావుకారు బుర్ర షావుకారు బుర్రే! ఇవి కొన్న నగలే'' అన్నాడు శ్రీకాంత్ అతన్ని మెచ్చుకుంటూ.

''నిజమే ... ఇదిగో, కె. యల్. అని వీటిమీద గుర్తు చూశారా? సేట్ కాంతీలాల్ కంపెనీవన్న మాట. అక్కడ తయారైనవి. మంచి నాణ్యమైన సరుకు తయారుచేస్తారు వాళ్లు'' అన్నాడు షావుకారు.

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది గేయాలు తిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

సేట్ నగల షాపులోనికి వెళ్లాడు శ్రీకాంత్.

''సేట్‌జీ ... ఈ నగలు చూడండి ... మీ షాపులో తయారైనవేనా?'' అని నగలను చూపించి అడిగాడు శ్రీకాంత్

ఒక్కొక్క వస్తువునేతీసి పరిశీలనగా చూశాడు సేట్.

''ఇవి ఇక్కడ తయారైనవే. ప్రతీ వస్తువు మీదా మా కంపెనీ గుర్తు వుంది చూడండి'' అన్నాడు గుమస్తా.

''ఎప్పుడెప్పుడు ఏ నగ ఎంతకి అమ్మారో చెప్పగలరా?'' అడిగాడు శ్రీకాంత్.

''అసలు ఈ నగలు మీదగ్గర యెందుకున్నాయి?'' సందేహాస్పదంగా అడిగాడు గుమాస్తా.

''ఇవి నా భార్య నగలు. ఆమె కొనుక్కున్నవి'' అన్నాడు శ్రీకాంత్.

''అదేమిటండీ ... ఇవి ఇంజనీరు సుదర్శనం గారు, జమీందారు లక్ష్మీజీరావుగారు ... ఇంకా .. ఎవరు చెప్మా ... గుర్తురావడంలేదు. ఆఁ ... ఆఁ ... తెల్లగా పొడవుగా వుంటాడు. నల్లకోటు. అదే... లాయరు వెంకటాచలంగారు...కొన్నారు... ఇవిగో పద్దులు చూడండి...'' అంటూ బిల్లుల పుస్తకం తెచ్చాడు గుమాస్తా.

ఒక్కొక్క నగ ధర, కొన్న తేదీ, సొమ్ము చెల్లించినవారి సంతకం కార్బన్ కాపీలు వున్నాయి.

''ఏమిటి సంగతి?'' అన్నట్లు సేట్ కనుబొమలు ముడివడ్డాయి

గుమాస్తా తలవంచుకుని ముసిముసిగా నవ్వాడు ''ఆ మధ్యజమీందారుగారితో సిల్కుపేలస్‌లో చీరలు కొంటున్న ఒకావిడను చూపించానే మీకు ... ఆవిడ ఇంజనీరుగారి అమ్మాయిలకు, జమీందారు గారి చెల్లెలికి, లాయరుగారి మేనకోడలికి ట్యూషన్లు చెబుతుంది. ఆవిడ భర్త ఈయన పాపం ...'

గుమాస్తా సేట్‌తో అంటున్న మాటలూ, వారి నవ్వులూ షాపుమెట్లు దిగి బైటకు వస్తున్న శ్రీకాంత్ చెవులో పడ్డాయి.

రిక్షాలో ఇంటికి బైలుదేరాడు ... అతని మనస్సు మనస్సులో లేదు ... రోడ్డుమీద నడిచే జనం, వచ్చే పోయే వాహనాలు, షాపులు, మేడలు అతని కళ్ల యెదుట గిర్రున తిరుగుతున్నాయి. ప్రపంచమే అతనిచుట్టూ పరిభ్రమిస్తున్నట్లుంది. రేడియోలలో నుండి, లౌడ్ స్పీకర్లలో నుండి వినబడే పాటలుగాని, జన సందోహం చెప్పుకునే కబుర్లుగాని, వాహనాల చప్పుళ్లుగాని అతని చెవులకు సోకడంలేదు. అతని జ్ఞానేంద్రియాలు పనిచేయడం మానివేశాయి.

వడివడిగాయింటికి చేరుకున్నాడు. చేతిలోని వస్తువుల బ్యాగ్ సావిట్లో దూరంగా గిరవాటు వేశాడు మూలకి. ఉరమకుండా పిడుగునెత్తిన పడితే ... భూమి బద్దలై తనను లోనికి లాక్కుంటే ... ఎంతబాగున్ను ... ఇక ఆలోచించ లేకపోయాడు ... అతని మెదడు మొద్దుబారి పోయింది ... శరీరం వశం తప్పిపోయినట్లని పిస్తోంది.

తలయెత్తి చూశాడు.

హాల్లో యెదురుగా తనదీ, వరలక్ష్మిదీ ఫొటోలు ఎన్‌లార్జి చేయించి తగిలించినవి కన బడ్డాయి. గోడమీద ఫొటోలోని వరలక్ష్మి ముఖం నల్లగా అలుక్కుపోయి, పిశాచంలాగకనబడుతోంది.

శ్రీకాంత్ ఒళ్లు వేడెక్కింది. కోపంతో ముఖం, కళ్లు యెర్రబడ్డాయి. పళ్లు పటపట కొరుకుతూ పక్కనున్న కుర్చీలాక్కుని ఎక్కి వరలక్ష్మి ఫొటోతీసి, బలంగా నేలకు వేసి కొట్టాడు. ... ''పిశాచీ ... నీకిదే తగిన శిక్ష'' అంటూ.

* * *

''పరంధామయ్యగారూ! పోస్ట్'' అంటూ వరలక్ష్మి తండ్రి పరంధామయ్యగారి చేతికి ఒక కవరిచ్చి వెళ్లిపోయాడు పోస్ట్‌మన్.

ఆ జాబు చదువుతున్న పరంధామయ్యగారి ముఖం వివర్ణమైపోయింది. ఆ జాబులోని విషయం—

''పరంధామయ్యగారికి :

మీ అమ్మాయి నీచ ప్రవర్తనవల్ల నలుగురిలోనూ తలయెత్తుకోలేని పరిస్థితిలో పడ్డాను. తెలిసినవారు ఎవరూ కనబడని దూరప్రాంతానికి వెళ్లి పోతున్నాను. నా కోసం వెదికించే వ్యర్థ ప్రయత్నం చెయ్యవద్దు... శ్రీకాంత్.''